జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం- ప్రజల కోసం
నిజామాబాద్
సోమవారం 13 మే 2024 పేజీలు 8



(నిజామాబాద్ ప్రతినిధి - ప్రజాజ్యోతి - ఎర్ల సంజీవ్)
నేడు జరిగే నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికలకు అధికారులు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. 29 మంది అభ్యర్థులు బరిలో ఉండగా కీలకమైన కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీల మధ్యనే పోటీ ఉండటం విశేషం. ఈ ఎన్నికల నిర్వహణకు 1808 పోలింగ్ కేంద్రాల్లో 17 లక్షల 4 వేల 867 ఓట్లు ఉండగా స్త్రీలు 8లక్షల 98 వేల 647 కాగా పురుషులు 8లక్షల 6 వేల 130 మందితో పాటు 90 మంది ఇతరులు ఉన్నారు. అత్యధికంగా 82 వేల 517 మంది స్త్రీలు అత్యధికంగా ఉన్నారు. వీరే ప్రధానంగా గెలుపు ఓటములను నిర్ణయించేది. ఇదిలా ఉంటే అత్యధికంగా నిజామాబాద్ అర్బన్‌లో 3,04,317, అత్యల్పంగా ఆర్మూర్‌లో 2,12,145 మంది ఓటర్లు ఉన్నారు.

# నేడే ఓటరు తీర్పు

- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- ఏడు అసెంబ్లీలు... 1808 పోలింగ్ కేంద్రాలు
- 17.05 లక్షల మంది ఓటర్లు
- 8.06 లక్షల పురుషులు... 8.99 లక్షల స్త్రీలు
- 3 వేల మంది పోలీసులతో భద్రత ఏర్పాట్లు
- నిబంధనాలు అతిక్రమిస్తే చర్యలు : కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు
- గీత దాటితే కేసులే సిపి సింగవార్ కల్మేశ్వర్

నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో పురుషుల కంటే మహిళల ఒటర్లు 82వేల 517 మంది ఎక్కువగా ఉన్నారు. అత్యధికంగా నిజామాబాద్ అర్బన్‌లో మహిళలు అత్యధికంగా ఉండగా 1,57,519, అత్యల్పంగా ఆర్మూర్‌లో 1,13,401 మహిళ ఓట్లు ఉన్నాయి. వీటితో పాటు వరుసగా నిజామాబాద్ రూరల్‌లో 1,36,818 మంది, కోరుట్లలో 1,28,863, జగిత్యాల 1,23,259, బాల్కొండ 1,22,068, బోధన్ 1,16,719 మహిళ ఓటర్లు ఉన్నారు. మొత్తంగా 8,98,647 మహిళ ఒట్లు కీలకంగా మారాయి. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో ఏడు శాసన సభ నియోజక వర్గాలు ఉండగా నిజామాబాద్ జిల్లాలో అయిదు నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బోధన్, ఆర్మూర్, బాల్కొండ నియోజక వర్గాలున్నాయి. జగిత్యాల జిల్లా పరిధిలో జగిత్యాల, కోరుట్ల నియోజక వర్గాలు ఉన్నాయి. జగిత్యాల, కోరుట్ల నియోజక వర్గాలలో కలిపి 4,81,924 ఓట్లు ఉన్నాయి. జగిత్యాలలో 113392 మందిపురుషులు, 123259 స్త్రీలు, ఇతరులు 24 మంది ఉండగా  పురుషుల కంటే 9,867 స్త్రీలు ఎక్కువగా ఉన్నారు.





# ఓటే అడగట్లే..!

- పలు కాలనీవాసుల ఎదురుచూపులు
- అందరికీ అందని ఎన్నికల 'తాయిలాలు' - పక్క కాలనీల్లో ఇస్తున్నారేమోనని ఆరా!
- రాత్రి వరకూ నేతల చుట్టూ ప్రదక్షిణలు - పైనుంచి వచ్చినా పంచట్లేదని ఆగ్రహం

**నిజామాబాద్,మే 12:** ప్రచార పర్వం ముగిసి ప్రలోభాల పర్వానికి తెరలేచినా ఇంకా డబ్బులు అందకపోవడం.. కనీసం ఓట్లు అడగడానికి కూడా నాయకులు రాకపోవడంపై ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. కొన్నిప్రాంతంలో.. ఓటు వేయాలంటూ ఏ పార్టీకి చెందిన నాయకులూ ఇంటికొచ్చి అడగట్లేదంటూ చాలా మంది మహిళలు చెబుతున్నారు. ఇటీవల రోడ్‌షో సందర్భంగా స్థానిక పార్టీ నేతలు పిలిస్తే వెళ్లామని.. అప్పుడు రూ.300 చొప్పున ఇచ్చారని, ఆ తర్వాత నాయకులు తమ వైపు తిరిగి చూసిందే లేదని ఒక మహిళ ఆవేదన వెలిబుచ్చారు. సూర్యనగర్ ప్రాంతంలోనే కాదు. నగరంలోని పలు కాలనీల్లో ఇదే పరిస్థితి కనిపిస్తున్నట్టు సమాచారం. అసెంబ్లీ, ఎన్నికల సందర్భంలో ఇంటింటికీ తిరిగి ఓటేయ్యాలంటూ అభ్యర్థించడమే కాకుండా మద్యం, డబ్బులు పంచిన నాయకులు.. ఈసారి కొన్ని ప్రాంతాల్లో అందుకు భిన్నంగా వ్యవహరిస్తుండడం గమనార్హం. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో.. రాజధాని, శివారు ప్రాంతాల్లోని లోక్‌సభ నియోజకవర్గాల్లో పోటీపడుతున్న ప్రధాన పార్టీల అభ్యర్థుల్లో ఒక్కొక్కరూ కనీసం దాదాపు రూ.50 కోట్ల మేర ఎన్నికల ఖర్చును అంచనా వేసుకున్నట్లు తెలిసింది. ఇంకొకరైతే వంద కోట్లయినా సరేదు, గెలుపు సాధించాలనే పట్టుదలతో ఉన్నారు. కానీ.. 'పంపిణీలు' కొన్ని ప్రాంతాలకు మాత్రమే పరిమితం కావడం, కొన్నిచోట్ల అసలు ఓటే అడగకపోవడంపై ఆశ్చర్యం వ్యక్తమవుతోంది.



# కాంగ్రెస్ వైపు ముస్లింల చూపు

**బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ వైపు మళ్లింపులో కీలక పాత్ర పోసించిన షబ్బీర్ అలీ**

**కాంగ్రెస్ కు మద్దతు చెప్పి బి ఆర్ ఎస్ కు భారీ షాక్ ఇచ్చిన ఎం పి ఆసదుద్దీన్ ఓ వై సి**

**4%రిజర్వేషన్, రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ తోనే సాధ్యం అని విశ్వసిస్తున్న మైనారిటీలు**

**7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 3.8 లక్షల ముస్లిం ఓట్లు**

(ప్రజాజ్యోతి, నిజామాబాద్ /నందిపేట్)
నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించడానికి సెక్యులర్ పార్టీ లైన బి ఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీలకు మైనారిటీ ఓట్లు కీలకం. 10 సంవత్సరాలనుండి బి ఆర్ ఎస్ కు మద్దతు తెలిన ముస్లింలు గత అసెంబ్లీ ఎన్నికల నుండి కాంగ్రెస్ వైపు మరలడం ప్రారంభించరు కానీ గంప గుత్త గా కాంగ్రెస్ కు వెయ్యకపోవడంతో ఓట్లు చీలి అర్మూర్, నిజామాబాద్ అర్బన్ లో బిజె పి గెలిచింది. గత చేదు అనుభవం దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ నాయకులు అప్రమత్తమై ముస్లిం ల మద్దతు పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హమ్దాన్ తదితర సీనియర్ మైనారిటీ నేతలను కాంగ్రెస్ రంగంలోకి దించి సఫలీకృతం అయింది. నిజామాబాద్ పార్లమెంట్ నియోజక వర్గంలో ముస్లింల ఓటు బ్యాంకుపై అధికార కాంగ్రెస్ దృష్టి సారించింది. నిజామాబాద్ అర్బన్, బోధన్, నిజామా బాద్ రూరల్, ఆర్మూర్, బాల్కొండ, కోరుట్ల,జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గాల్లో 17 లక్షల ఓట్లు ఉంటే అందులో 3.80 లక్షల మంది ముస్లిం ఓటర్లు ఉన్నారు. ఈ నేపథ్యంలో లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించేందుకు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి టి.జీవన్ రెడ్డి తరపున పార్టీ మైనారిటీ నేతలు విస్తృత ప్రచారం చెసి దేశ భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని మైనారిటీలా పై దాడులు ఆగి హిందూ ముస్లిం భాయి భాయి గా జీవించాలంటే కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని ఇంటి ఇంటికి వెళ్లి అవగాహన కల్పించి మద్దతు పొందరు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో ముస్లింల ఓటు బ్యాంకు కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య చీలిపోయి రెండు చోట్ల బి జె పి ఎం ఎల్ ఏ లు గెలిచినా విషయాన్నీ గుర్తు చేస్తూ అందరు ఏకమై కాంగ్రెస్ కు ఓటు వెయ్యాలని వివరించారు. జాతీయ సర్వేలు సైతం ముస్లిం లు కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నాయని తెలుపుతున్నాయి . దీంతో బోధన్ కాంగ్రెస్ ఎమ్మెల్యే పి.సుదర్శన్‌రెడ్డి, రూరల్ ఎం ఎల్ ఏ డా బూపాతి రెడ్డి, అర్మూర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్‌లు వినయ్ రెడ్డి మైనార్టీ నేతలు ఉర్దూ అకాడమీ చైర్మెన్ తహేర్ బిన్ హందన్, మాజీ డిప్యూటీ మేయర్ ఫహీం సయ్యద్ నజీబ్ అలీ లు మద్దతు కూడగట్టరు. హైదరాబాద్ ఎం పి ఆసదుద్దీన్ ఓ వై సి సైతం కాంగ్రెస్ కు మద్దతుగా వీడియో రిలీజ్ చెసి బి ఆర్ ఎస్ కు భారీ షాక్ ఇచ్చారు దింతో ముస్లిం ఓట్లు చీలకుండా చెయ్యడంలో కాంగ్రెస్ సఫలికృతం అయిందని విశ్లేషణ జరుగుతుంది. పార్లమెంట్ ఎన్నికల్లో ముస్లిం ఓటర్ల మద్దతు పొందడానికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హమ్దాన్ తదితర సీనియర్ మైనారిటీ నేతలు జిల్లా లోని బి ఆర్ ఎస్ మైనారిటీ నేతలను కార్పొరేటర్ లను కాంగ్రెస్ పార్టీలోకి తెచ్చుకుంది. యూపీఏ హయాంలో అప్పటి నిజామాబాద్ ఎంపీ మధు గౌడ్ యాష్కీ ముస్లిం నేతలతో గల సత్సంబంధాల వలన ముస్లిం ఓట్లు భారీగా వస్తున్నాయని ఆశభావం వ్యక్తం చేస్తున్నారు. అదే తరహాలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పనులు, ఉచిత విద్యుత్, ఆర్ టి సి ఉచిత టికెట్ తదితర పథకాల వలన మైనార్టీల ఓట్లు వస్తాయని పార్టీ భావిస్తుంది.

**గంగ -జామున తహజిబ్ కాంగ్రెస్ తోనే సాధ్యం**

నందిపేట్ మండల ముస్లిం కమిటి అధ్యక్షుడు మొహమ్మద్ జావీద్ శుక్రవారం ఎం పి అభ్యర్థి జీవన్ రెడ్డి గెలుపు కోసం బి ఆర్ ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరారు.. అయన ప్రజాజ్యోతి తొ మాట్లాడుతూ దేశం లో గల హిందూ ముస్లిం భాయి-భాయి %ద% గంగ జామున తహజిబ్ పరంపర కొనసాగాలంటే జాతీయ స్థాయిలో గల సెక్యులర్ పార్టీ నేత రాహుల్ గాంధీ కి ఎస్ సి, ఎస్ టి, బి సి, మైనారిటీలు మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. ఈసారి ముస్లిం లు అందరు కాంగ్రెస్ కు ఓటు వేసి ప్రజాస్వామ్యన్ని, రాజ్యాంగం కల్పించిన హక్కులు కాపాడుకొంటామని అయన తెలిపారు.

# డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను సందర్శించిన కలెక్టర్



**నిజామాబాద్ అర్బన్ ప్రజాజ్యోతి మే 12:** పార్లమెంటు ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదివారం సందర్శించారు. పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్ అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి డిచ్పల్లి సీఎంసీ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరుతెన్నులను కలెక్టర్ ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, షామియానాలు ఇతర అన్ని వసతులు ఏర్పాటు చేయగా, పీ.ఓ, ఏ.పీ.ఓ, ఓ.పీ.ఓలతో కూడిన బృందాలన్నీ హాజరయ్యారా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. ఈవీఎంల పనితీరును ప్రయోగాత్మకంగా వివరిస్తున్న తీరును గమనించారు. ఎలాంటి లోటు పాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి పీ.ఎస్ లకు తీసుకెళు_న్న సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తేవాలని సహాయ ఏఆర్‌ఓలకు సూచించారు.

**భద్రత నడుమ కౌంటింగ్ హాల్ స్ట్రాంగ్ రూం కు పోస్టల్ బ్యాలెట్ల తరలింపు**

కాగా,నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గానికి సంబంధించిన పోస్టల్ బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ ఓట్ల లెక్కింపు కేంద్రమైన సీఎంసీ కళాశాలలోని స్ట్రాంగ్ రూం కు ఆదివారం తరలించారు. రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు స్వీయ పర్యవేక్షణలో ఈ ప్రక్రియ కొనసాగింది. ఆయా పార్లమెంటు నియోజకవర్గాల నుండి వచ్చిన పోస్టల్ బ్యాలెట్లను ముందుగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని స్ట్రాంగ్ రూంలో భద్రపర్చగా, వాటిని పకడ్బందీ ఏర్పాట్ల మధ్య ప్రత్యేక కంటైనర్ వాహనంలో ఆదివారం కౌంటింగ్ సెంటర్ స్ట్రాంగ్ రూం కు చేర్చారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్ తో పాటు ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు, వారి ఏజెంట్ల సమక్షంలో పోస్టల్ బ్యాలెట్లను జాగ్రత్తగా భద్రపర్చి, స్ట్రాంగ్ రూంకు సీల్ వేశారు.

## పదో తరగతి ఫలితాల్లో సత్తా చాటిన గురుకుల విద్యార్థినికి సన్మానం

మాక్లూర్,ప్రజాజ్యోతి,మే 12



మాక్లూర్ మండలం దర్శోరా గ్రామానికి చెందిన పల్లికొండ స్పందన తండ్రి పల్లికొండ శ్రీను అనే విద్యార్థిని ఆర్మూర్ గురుకుల పాఠశాలలో చదివి పదవ తరగతి ఫలితాలలో 9.5 గ్రేడ్ ఉత్తమ ప్రతిభ కనబరిచి నందున తెలంగాణ గంగాపుత్ర సంఘం నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు నిలీ రాంచందర్,ప్రధాన కార్యదర్శి ఎల్లుల లింగం అధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ప్రతిభ పురస్కారం అందించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డిఐఈఓ రాజారాం,తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఏర్పాటైన పోలింగ్ కేంద్రాలు



**రెంజల్ ప్రజా జ్యోతి మే 12 :** రెంజల్ మండలంలో అన్ని గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసినట్లు తాహసిల్దార్ ఎంఎ కలీం, ఎంపీడీవో శ్రీనివాస్ లు తెలిపారు. ఆదివారం మండలంలోని గ్రామాలలో పాఠశాలలో మరియు ప్రభుత్వ కార్యాలయం వద్ద 34 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండలంలో సుమారు 29 వేలకు పైగా ఓటర్లు ఉన్నారని ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు సిబ్బందిని ఆర్డీవో కార్యాలయం నుండి తరలించడం జరిగిందని, పోలీస్ ప్రొటెక్షన్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఒక్కొక్క పోలింగ్ కేంద్రంలో సుమారు ఐదుగురు విధులు నిర్వహించడం జరుగుతుందని అధికారులు తెలిపారు.

## మెడికల్, బ్లడ్ డొనేషన్ క్యాంపులకు అపూర్వ స్పందన



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మే 12:** ఇందూర్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా గారి జన్మదిన సందర్భంగా ఆర్యవైశ్య పట్టణ సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ గారు పాల్గొని ఉచిత శిబిరన్ని ప్రారంభించడం జరిగింది,ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుండి అపూర్వ స్పందన లభించింది, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,అనంతరం మర్వాడీ గల్లీలో డిఎస్ న్ కార్యాలయంలో ఇందూర్ బ్లడ్ బ్యాంకు వారు నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే గారు ప్రారంభించడం జరిగింది,ఈ సందర్భంగా బిజెపి నాయకులు, అభిమానులు దాదాపు 100 మంది రక్తదానం చేయడం జరిగింది ఈ సందర్భంగా ధన్ పాల్ గారు మాట్లాడుతు ఉచిత వైద్య శిబిరాన్ని, రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసిన డాక్టర్స్, మెడికల్ సిబ్బందికి, నాయకులకు, కార్యకర్తలకు ప్రతేక ధన్యవాదములు తెలిపారు,ఇందూర్ ప్రజల ఆధారాభిమానాలు ఎల్లపుడు ఉండాలని, అలాగే తన పుట్టిన రోజు సందర్భంగా ఇందూర్ లో ప్రజలు అందరు ఓటు హక్కు వినియోగించుకొని పోలింగ్ బూత్ లలో 100% పోలింగ్ జరిగేలా కార్యకర్తలు,నాయకులు కృషి చేసి తన పుట్టినరోజు బహుమతి ఇవ్వాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోల్ల లక్ష్మీనారాయణ కార్పొరేటర్స్ నారాయణ, బట్టు రఘువేంద్ర, మల్లేష్ యాదవ్,నాయకులు, నాగరాజు, వీరేందర్, రాకేష్, కార్తీక్, మురళి, సతీష్,కర్ర వర్ధన్, శిలా శీను,నరేష్ గౌడ్ టింకు, దీపక్, సురేష్,బట్టికిరి ఆనంద్ కులచారి సంతోష్, మరియు నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# నేడే ఓటరు తీర్పు

**- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు**
**- ఏడు అసేంబ్లీలు...**
**1808 పోలింగ్ కేంద్రాలు**
**- 17.05 లక్షల మంది ఓటర్లు**
**- 8.06 లక్షల పురుషులు... 8.99 లక్షల స్త్రీలు**
**- 3 వేల మంది పోలీసులతో భద్రత ఏర్పాట్లు**
**- నిబంధనాలు అతిక్రమిస్తే**
**చర్యలు : కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు**
**- గీత దాటితే కేసులే : సిపి సింగవార్ కల్మేశ్వర్**




**(నిజామాబాద్ ప్రతినిధి - ప్రజాజ్యోతి - ఎడ్ల సంజీవ్)**

నేడు జరిగే నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికలకు అధికారులు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. 29 మంది అభ్యర్థులు బరిలో ఉండగా కీలకమైన కాంగ్రెస్, బిజెపి, బిఅర్ఎస్ పార్టీల మధ్యనే పోటీ ఉండటం విశేషం. ఈ ఎన్నికల నిర్వహణకు 1808 పోలింగ్ కేంద్రాల్లో 17 లక్షల 4 వేల 867 ఓట్లు ఉండగా స్త్రీలు 8లక్షల 98 వేల 647 కాగా పురుషులు 8లక్షల 6 వేల 130 మందితో పాటు 90 మంది ఇతరులు ఉన్నారు. అత్యధికంగా 82 వేల 517 మంది స్త్రీలు అత్యధికంగా ఉన్నారు. వీరే ప్రధానంగా గెలుపు ఒటములను నిర్ణయించేది. ఇదిలా ఉంటే అత్యధికంగా నిజామాబాద్ అర్బన్‌లో 3,04,317, అత్యల్పంగా ఆర్మూర్‌లో 2,12,145 మంది ఒటర్లు ఉన్నారు.

**మహిళలే కీలకం...**

నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో పురుషుల కంటే మహిళల ఒటర్లు 82వేల 517 మంది ఎక్కువగా ఉన్నారు. అత్యధికంగా నిజామాబాద్ అర్బన్‌లో మహిళలు అత్యధికంగా ఉండగా 1,57,519, అత్యల్పంగా ఆర్మూర్‌లో 1,13,401 మహిళ ఓట్లు ఉన్నాయి. వీటితో పాటు వరుసగా నిజామాబాద్ రూరల్‌లో 1,36,818 మంది, కోరుట్లలో 1,28,863, జగిత్యాల 1,23,259, బాల్కోండ 1,22,068, బోధన్ 1,16,719 మహిళ ఓటర్లు ఉన్నారు. మొత్తంగా 8,98,647 మహిళ ఒట్లు కీలకంగా మారాయి.

**స్థానికత దెబ్బ తీస్తుందా.?**

నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో ఏడు శాసన సభ నియోజక వర్గాలు ఉండగా నిజామాబాద్ జిల్లాలో అయిదు నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బోధన్, ఆర్మూర్, బాల్కోండ నియోజక వర్గాలున్నాయి. జగిత్యాల జిల్లా పరిధిలో జగిత్యాల, కోరుట్ల నియోజక వర్గాలు ఉన్నాయి. జగిత్యాల, కోరుట్ల నియోజక వర్గాలలో కలిపి 4,81,924 ఓట్లు ఉన్నాయి. జగిత్యాలలో 113392 మందిపురుషులు, 123259 స్త్రీలు, ఇతరులు 24 మంది ఉండగా పురుషుల కంటే 9,867 స్త్రీలు ఎక్కువగా ఉన్నారు. అలాగే కోరుట్లలో 116382 పురుషులు, 128863 స్త్రీలు, 4 ఇతరులు ఉన్నారు. కాగా పురుషుల కంటే కోరుట్లలో స్త్రీలు 12,481 మంది ఎక్కువగా ఉన్నారు. మొత్తం మీద 22,348 మంది స్త్రీ ఒటర్లు జగిత్యాల జిల్లా పరిధిలో ఎక్కువగా ఉన్నారు. వీరే స్థానికతపై ఎక్కువ దృష్టి పెట్టినట్లు ప్రచారంలో ఉంది. ఈ ఓట్లు స్థానికత ఫిలింగ్‌లో పని చేస్తే జగిత్యాలకు చెందిన కాంగ్రెస్ అభ్యర్థి తాటపర్తి జీవన్‌రెడ్డికి అనుకూలంగా ఉంటాయనే ప్రచారం ఉంది. ఈ ఓట్లు ఇప్పుడు అటు బిజెపికి, ఇటు బిఅర్ఎస్‌కు సవాల్‌గా మాచాయి.

**త్రిముఖం... వ్యూహం ప్రతివ్యూహం..**

నిజామాబాద్ పార్లమెంట్ స్థానంలో త్రిముఖ పోరు ఖాయం అయింది. నిన్నటి వరకు పోటాపోటీగా ప్రచారం చేసి ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకున్నారు. ఇక మిగిలింది నేడు పోలింగ్. పార్లమెంట్ పరిధిలోని ప్రజలు సీరా చుక్కతో నేడు తమ తీర్పు చెప్పేందుకు సిద్దం అయ్యారు. అయితే బిజెపి ఇప్పటికే హిందు మతం పేరుతో మోడీ నాయకత్వాన్ని కోరుకుంటు ప్రచారం చేసింది. ఇదిలా ఉంటే కాంగ్రెస్ పార్టీ గ్యారంటీలతో ప్రచారం చేస్తు మోడీకి వ్యతిరేకంగా ప్రచారం చేసింది. మద్యేమార్గంగా బిఅర్ఎస్ తెలంగాణ పదేళ్ల పాలన, అభివృద్ధి, సంక్షేమ ఫలాలపై ప్రచారం చేసుకుంది. ప్రచారం ముగిసి ఇప్పుడు వ్యూహం, ప్రతి వ్యూహం పన్నుతో ఓటర్లను మెప్పించేందుకు రంగం సిద్దం చేసుకున్నారు. నేడు ఓటరు తీర్పును ఈవీఎంలలో రిజర్వు చేయనున్నారు.

**మైనారిటీలపైనే ఆశలు...**

నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో మైనారిటీల ఓట్లు కీలకంగా మారాయి. వీరితో పాటు సామాజిక కోణంలో మున్నూరుకాపు, పద్మశాలీల ఓట్లను సైతం రాబట్టుకునే పనిలో మూడు పార్టీలు ప్రయత్నాలు చేసాయి. ముఖ్యంగా మైనారిటీ ఓట్లు సుమారు 4 లక్షల మేరకు ఉంటాయనే అంచనాతో కాంగ్రెస్, బిఅర్ఎస్‌లు పోటాపోటీగా ప్రచారం చేసారు. ఈ ఓట్లే లక్ష్యంగా రెండు పార్టీలు పోటీపడి మరి ప్రచారం చేసారు. బిజెపి వీరికి దూరంగా ఉంది. మైనారిటీలు కాంగ్రెస్ వైపునకు ఉంటే బిజెపికి ప్రమాదం తప్పదు. కానీ రెండుగా చీలితే పరోక్షంగా బిజెపికి లాభం చేకూరనుంది. దీంతో అందరి దృష్టి, అంచనాలు మైనారిటీల ఓట్లపైనే ఉంది. ఇక బిఅర్ఎస్, బిజెపి అభ్యర్థులు ఇద్దరు మున్నూరు కాపులు కావడంతో ఈ ఓట్లు రెండు వర్గాలుగా చీలిపోయే ప్రమాదం ఉంది. అదే జరిగితే ఇద్దరిలో ఎవరికి మెజారిటీ మున్నూరుకాపులు మొగ్గు చూపుతారో మరి. ఇక పద్మశాలీలు కీలకంగా మారారు. ఇప్పటికే మూడు పార్టీలు పోటాపోటీగా వీరితో సమావేశాలు, సభలు ఏర్పాటు చేసాయి. కానీ వీరి ఒటు ఎటువైపునకు ఉంటుందనేది అంతుచిక్కడం లేదు.

**వ్యతిరేకత... మోడీ ఫోబియా...**

నిజామాబాద్ పార్లమెంట్‌లో బిజెపి నుంచి పోటీ చేస్తున్న సిట్టింగ్ ఎంపి ధర్మపురి అరవింద్‌పై ఇంటా బయట వ్యతిరేకగ ఉంది. అయిదేళ్లలో ఏలాంటి అభివృద్ధి చేయలేదనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. దానికి తోడు పార్టీలోనూ వ్యతిరేకత, సీనియర్ నాయకులు దూరంగా ఉండటం గమనర్హం. పసుపు బోర్డు, షుగర్ ఫ్యాక్టరీ హామిలు సమస్యగా మారాయి. దీంతో బిజెపి నేతలు మోడీ ఫోబియాపై ఆశలు పెంచుకున్నారు. దేశవ్యాప్తంగా మోడీ జపం నడవడం, హిందుమతం పరిరక్షణ పేరుతో జరుగుతున్న ప్రచారమే గెలిపిస్తుందనే నమ్మకంతో ఉన్నారు. బిఅర్ఎస్ పార్టీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ గత ఎన్నికల్లో వచ్చిన ఓట్లు, స్థానిక నాయకత్వంతో పాటు పార్టీ క్యాడర్‌ను నమ్ముకుని పని చేస్తున్నారు. అలాగే అయా నియోజక వర్గాలలో పోటీ చేసిన అనుభవం, సీనియర్ నాయకుడిగా జిల్లాలో అందరికి సుపరిచితుడు కావడం కలిసి వచ్చే ఆంశంగా ఉంది. ఆర్మూర్, నిజామాబాద్ రూరల్‌లో ఎమ్మెల్యేగా పని చేయడమే కాకుండా మున్నూరుకాపు సామాజిక వర్గం, కలివిడితనంతో సామాజికంగా అన్ని కుల, వర్గాల వారి మద్దతు ఉంది. దీనితోడు పార్టీ క్యాడర్‌తో గెలుపు ఖాయం అనే దీమాలో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్‌రెడ్డి ఎమ్మెల్సీగా సీనియర్ కాంగ్రెస్ నాయకుడిగా అందరికి సుపరిచితుడే. అలాగే సీనియర్ నాయకుడు కావడంతో పాటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకత్వం, క్యాడర్‌పై ఆశలు పెట్టుకోని పని చేస్తున్నారు. మరోవైపు జగిత్యాల జిల్లాకు చెందిన వ్యక్తి కావడంతో స్థానికతతో బయట పడేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. ఎవరికి వారే త్రిముఖ పోరులో ఉన్నప్పటికి నిజామాబాద్ పార్లమెంట్ ఓటర్లు ఎవరికి పట్టం కడతారో వేచి చూడాలి మరి.

అతిక్రమిస్తే చర్యలు : జిల్లా ఎన్నికల అధికారి రాజీవ్‌గాంధీ హనుమంత్...

ఎన్నికల నియమ నిబంధనాలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని నిజామాబాద్ జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి రాజీవ్‌గాంధీ హనుమంత్ తెలిపారు. ఇప్పటికే అన్ని పోలింగ్ కేంద్రాల వద్దల ఏర్పాట్లు పూర్తి చేసామని, ఎన్నికల సిబ్బంది గానీ, అయా పార్టీల అభ్యర్థులు, నాయకులు నిబంధనాలను అతిక్రమిస్తే ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో నిబంధనాలకు లోబడి పని చేయాలని సూచించారు.

**కేసులు తప్పవు : సీపీ కల్మేశ్వర్...**

ఎన్నికల నిర్వహణలో కమిషన్ నిబంధనాలను అతిక్రమిస్తే పోలీసు కేసులు తప్పవని నిజామాబాద్ సీపీ సింగన్‌వార్ కల్మేశ్వర్ తెలిపారు. ఇప్పటికే పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తు పార్టీ అభ్యర్థులకు అన్ని విధాలుగా ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద, అలాగే జిల్లా వ్యాప్తంగా 144 సేక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. నిబంధనాలను అతిక్రమించిన ఏలాంటి అసాంఘ్నీక కార్యకలపాలకు పాల్పడిన అల్లర్లు చేయాలనే ఉద్దేశ్యంతో పని చేసిన పోలీసు కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**ఇవి ఓటర్ల లెక్కలు...**

నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజక వర్గాలలో ఓటర్ల నమోదు వివరాలు ఇలా ఉన్నాయి. నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్‌లో ఎక్కువ మంది ఓటర్లు ఉన్నారు. అత్యల్పంగా ఆర్మూర్ నియోజకవర్గంలో నమోదు అయ్యారు. వీరిలో మహిళ ఓటర్లే కీలకంగా మారారు.



| నియోజకవర్గం | పురుషులు | స్త్రీలు | ఆదర్స్ | మొత్తం | పో. సెంటర్స్ |
|---|---|---|---|---|---|
| ఆర్మూర్ | - 98737 | -113401 | -7 | -212145 | -217 |
| బోధన్ | - 106372 | -116719 | -5 | -223096 | -246 |
| నిజామాబాద్ అర్బన్ | - 146757 | -157519 | -41 | -304317 | -289 |
| నిజామాబాద్ రూరల్ | - 119769 | -136818 | -6 | -256593 | -293 |
| బాల్కోండ | - 104721 | -122068 | -3 | -226792 | -247 |
| కోరుట్ల | - 116382 | -128863 | -4 | -245249 | -262 |
| జగిత్యాల | - 113392 | -123259 | -24 | -236675 | -254 |
| మొత్తం | - 806130 | -898647 | -90 | -1704867 | -1808 |